

చెంచు కాలనీ వాసులతో మాట్లాడుతున్న డీఎస్పీ రాములు

## శాంతి భద్రతల పరిరక్షణకే కార్డన్ సెర్చ్

గణపురం, నవంబర్ 17 : శాంతి భద్రతల పరిరక్షణకే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి డీఎస్పీ రాములు అన్నారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని చెంచుకాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల ధృవ పత్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ వేణు చందర్, ఎస్సైలు మచ్చ సాంబమూర్తి, రమేశ్, శ్రీధర్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ కూడలిలో విద్యార్థుల మానవహారం

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

భూపాలపల్లి రూరల్, నవంబర్ 17 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఓటర్లందరూ ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కే దేవరాజం అన్నారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తాటి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గులాబీ జెండా.. అందరికీ అండ

- పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి
- భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- పార్టీలో చేరిన బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శి
- కాంగ్రెస్ నుంచి మరికొందరు..

శాయంపేట, నవంబర్ 17 : గులాబీ జెండా అందరికీ అండగా నిలుస్తుందని, ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ మార్క అరుణకుమారస్వామి, మాజీ వార్డు మెంబర్ పైళ్ల రాజయ్య, ముల్కనూరు నర్సయ్య తదితరులు బీఆర్‌ఎస్‌లో శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సమక్షంలో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం గండ్ర మాట్లాడుతూ తనను మరోసారి ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ గులాబీ జెండా కిందకు రావాలన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ఎనలేని ప్రగతి సాధించామన్నారు. పేదలు, బడుగు వర్గాల అభ్యున్నతి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. అన్ని వర్గాలకు సంక్షే మ పథకాలను అందించింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనన్నారు. ప్రతిపక్ష పార్టీలు చెప్పేందుకు ఏమీ లేవన్నారు. ప్రజలను మభ్యపెడుతూ ఓట్లను రాబట్టుకోవాలని చూస్తున్నారన్నారు. ఎవరెన్ని చేసినా తన గెలుపును ఆపలేరన్నారు. బీఆర్‌ఎస్‌కు ప్రజల్లో ఎంతో ఆదరణ కనిపిస్తోందని, ప్రభుత్వ పథకాలే గెలిపిస్తాయన్నారు. ఎల్లప్పుడు ప్రజల మధ్యనే ఉంటానని, ప్రజాసేవే పరమావధి అన్నారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు, ఎమ్మెల్యే సోదరుడు గండ్ర భూపాల్‌రెడ్డి, ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండలాధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లతాలక్ష్మారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

### బీఆర్‌ఎస్‌లో చేరిక

మండలంలోని మైలారానికి చెందిన బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శి చల్లా తిరుపతిరెడ్డి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ మేరకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గండ్ర గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని తిరుపతిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక

రేగొండ, నవంబర్ 17 : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు 25 మంది శుక్రవారం టౌన్ అధ్యక్షుడు కోలెపాక భిక్షపతి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి గండ్ర అభిలాష్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గజ్జల నరేశ్, రాజు, యాస శంకర్, సుధాకర్, గడ్డం రాజు, సారయ్య, సురేశ్, కోలెపాక ప్రకాష్, రొంటల నిరంజన్ తదితరులు న్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామాల పాపిరెడ్డి, ఎంపీటీసీలు మైస సుమలతా భిక్షపతి, కేసిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఐలి శ్రీధర్‌గౌడ్, కుందూరు విద్యాసాగర్‌రెడ్డి, మైస సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో గండ్ర అభిలాష్‌రెడ్డి

## కాంగ్రెస్ ప్రచారానికి అనుమతి లేదని ఫిర్యాదు

శాయంపేట, నవంబర్ 17 : మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు అనుమతి లేకున్నా ప్రచారం నిర్వహించారని ఎన్నికల ఫ్లయింగ్ బృందం అధికారి, ఎంపీవో రంజిత్‌కుమార్ శాయంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. మాందారిపేట, పెద్దకోడెపాకలో శుక్రవారం, గట్లకానిపర్తి, సూరంపేట, నర్సింహులపల్లి గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని అనుమతి తీసుకున్నారని తెలిపారు. కాని, శుక్రవారమే అన్ని గ్రామాల్లో భూపాలపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు ప్రచారం చేశారని, ఎన్నికల నిబంధనల ప్రకారం అనుమతి తీసుకున్న రోజే ప్రచారం నిర్వహించుకోవాలన్నారు. ఇది ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కిందకే వస్తున్నందని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రంజిత్ తెలిపారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు.

# మ్యానిఫెస్టో వివరిస్తూ.. ఓటు అభ్యర్థిస్తూ..

- గండ్ర గెలుపే ధ్యేయంగా శ్రేణుల ప్రచారం
- ఇంటింటికీ తిరుగుతున్న నాయకులు
- అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరణ
- కారు గుర్తుకు ఓటేయాలని వినతి

కృష్ణకాలనీ, నవంబర్ 17 : బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపే ధ్యేయంగా భూపాలపల్లి మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో పార్టీ నాయకులు శుక్రవారం ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. 1వ వార్డు గడ్డిగానిపల్లి, సెగ్గంపల్లిలో చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి, 12వ వార్డులో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, 8, 27 వార్డుల్లోని జవహర్‌నగర్, హైటెక్, జయశంకర్, రెవెన్యూ కాలనీల్లో ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్ రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ నూనె రాజు, 2వ వార్డు ఫక్కీరుగడ్డ, 3వ వార్డు సీఆర్ నగర్, 11వ వార్డు వేశాలపల్లి, 14వ వార్డు జంగేడు, 18వ వార్డు గాంధీనగర్, 21వ వార్డు హనుమాన్ నగర్, 23, 24 వార్డుల్లోని కారల్‌మార్క్స్ కాలనీ, 30వ వార్డు రెడ్డికాలనీలో స్థానిక కౌన్సిలర్లు ఆకుదారి మమతా రాయమల్లు, పిల్లలమర్రి శారదా నారాయణ, బానోత్ రజితా జుమ్ములాల్, దార పూలమ్మ, నాగుల శిరీషా దేవేందర్‌రెడ్డి, జక్కం రవికుమార్, మేకల రజితా మల్లేశ్, శిరుప అనిల్, మాడ కమలా లక్ష్మారెడ్డి, 5,6 వార్డుల్లోని యాదవ కాలనీ, కృష్ణకాలనీల్లో వార్డు ఇన్‌చార్జి పైడిపెల్లి రమేశ్, కౌన్సిలర్ ఎడ్ల మౌనికా శ్రీనివాస్, 13వ వార్డు కాశీంపల్లిలో పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, కౌన్సిలర్ మంగళపెల్లి తిరుపతి, 4, 7, 25, 26 వార్డుల్లోని కారల్ మార్క్స్‌కాలనీ, రాజీవ్ నగర్ కాలనీ, సింగరేణి టీ-2, సీ-2 క్వార్టర్స్‌లో స్థానిక కౌన్సిలర్లతో కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, 15, 28 వార్డుల్లోని కాకతీయ కాలనీ, ఇందిరానగర్, ఎండీ క్వార్టర్స్‌లో ఇన్‌చార్జిలు బండారి రవి, బీబీ చారి, 19వ వార్డులో ఇన్‌చార్జి గుమ్మడి భాగ్యలక్ష్మి, 20వ వార్డు శాంతినగర్‌లో యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు గౌడ్, వార్డు అధ్యక్షుడు రడపాక రమేశ్ ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో మాడ హరీశ్‌రెడ్డి, దొంగల ఐలయ్య, సింగనవేణి చిరంజీవి యాదవ్, కవ్వంపెల్లి శేఖర్, లక్కాకుల దేవేందర్, పిల్లి క్రాంతి కుమార్, గండి శ్రీనివాస్, మోకిడి అశోక్, మల్లారెడ్డి, దేవేందర్, పెసరు నాగరాజు, శ్యామ్, మధూకర్‌రెడ్డి, మామిడి కుమార్, మేనం రాజేందర్, చిత్రంజన్, రాజేందర్, దుర్గం అశోక్, రంజిత్, సెగ్గం దినేశ్, శ్రీకాంత్ పటేల్, పోలవేని మహేందర్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, 11వ వార్డు యూత్ ఉపాధ్యక్షుడు భూక్యా రాజ్ కుమార్ గండ్ర వెంకటరమణారెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని శుక్రవారం తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామికి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

### శాయంపేటలో..


శాయంపేట : భూపాలపల్లిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన గండ్ర వెంకటరమణారెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కూతురు ప్రియాంకరెడ్డి, కోడలు వైశాలి రెడ్డి కోరారు. మండలంలోని పెద్దకోడెపాకలో శుక్రవారం స్థానిక నేతలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. గోవిందాపూర్‌లో బీఆర్‌ఎస్ నాయకుడు, గండ్ర సోదరుడు భూపాల్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండలాధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లతా లక్ష్మిరెడ్డి , దూదిపాల తిరుపతి రెడ్డి, వావిలాల వేణుగోపాల్, మాచర్ల మంగమ్మ రవి, అమ్మ అశోక్, కోగిల కిరణ్, మంద నరేశ్, మంద మల్లయ్య, బుర్ర విజయ్, ఇమ్మడిశెట్టి రవీందర్, ఇమ్మడిశెట్టి సదానందం, సావాసి రమేశ్, చెక్క రామ్మూర్తి, కోగిల రవి, శంకర్, శ్రీనివాస్, భిక్షపతి, కొమ్ముల సదానందం, సుధాకర్, సుగుణాకర్, చిట్టి బాబు, తిరుపతి, భిక్షపతి, శ్రీనివాస్, రవీందర్, కుమారస్వామి, సుధాకర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

### రేగొండలో..


రేగొండ : బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ రేగొండ, గోరి కొత్తపల్లి మండలాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం రేగొండ, గోరికొత్తపల్లి, దమ్మన్నపేట, మడుతపల్లి, నిజాంపల్లె, జగ్గయ్యపేట, భాగిర్థిపేట, నారాయణపురం, తిరుమలగిరి తదితర గ్రామాల్లో కార్యకర్తలు గడపగడపకు వెళ్లి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో మండలాధ్యక్షులు అంకం రాజేందర్, మటిక సంతోష్, నాయకులు మోడెం ఉమేశ్‌గౌడ్, నడిపెల్లి విజ్జన్‌రావు, ఇంగె మహేందర్, కొల్గూరి రాజేశ్వర్‌రావు, కుందూరు విద్యాసాగర్‌రెడ్డి, మైస భిక్షపతి, సామల పాపిరెడ్డి, కోలెపాక భిక్షపతి, నడిపెల్లి శ్రీనివాసరావు, కుసుంభ రంజిత్‌కుమార్, కేసిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఐలి శ్రీధర్‌గౌడ్, పాతపెల్లి సంతోష్, అముల రాజయ్య, గంజి రజినీకాంత్, పేరాల ప్రశాంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### గణపురంలో..

గణపురం : బీఆర్‌ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపునకు మండలంలోని ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని మండలాధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కర్కపల్లి, చెల్పూర్ గ్రామాలతో పాటు గణపురం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పూర్ణచంద్రారెడ్డి, నడిపెల్లి మధుసూదన్‌రావు, నారగాని దేవేందర్ గౌడ్, అనగాని మల్లేశ్, జన్ను ఓదెలు, పెంచాల రవీందర్, గట్టు నరహరి, వడ్డెం బాబు, పొట్ల సందీప్, బుర్ర భాస్కర్, సమ్మయ్య, రాజమౌళి, రాంచంద్రు, సుధాకర్, మోటపోతుల శివశంకర్ గౌడ్, చెన్నూరి రమాదేవీ మధూకర్, రజియా తదితరులు పాల్గొన్నారు.



కృష్ణకాలనీ : కాశీంపల్లిలో ప్రచారం చేస్తున్న హరిబాబు



శాయంపేట : గోవిందాపూర్‌లో గండ్ర భూపాల్‌రెడ్డి



రేగొండ : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



గణపురం : కర్కపల్లిలో నాయకుల ప్రచారం